ఘాటెక్కిన అల్లం

ప్రజాశక్తి - మండపేట

కొనకుండానే అల్లం ఘాటు వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. హోల్‌సేల్ మార్కెట్‌లో కేజీ రూ.120 కాగా రిటైల్ మార్కెట్‌లో కేజీ రూ.150కి పైగా పలుకుతోంది. ప్రధానంగా ప్రజల అవసరాల మేరకు స్థానికంగా అల్లం అందుబాటులో లేదు. దీంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో అల్లం ధర అధికంగా ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. ప్రధాన మార్కెట్లో కేజీ రూ.150 నుంచి రూ.160 పలుకుతుండగా రైతు బజార్‌లో రూ.110 వరకూ ఉంది. గతంలో రూ.10కి వ్యాపారులు అల్లం ముక్క పెట్టేవారు. ప్రస్తుతం రేటు ఎక్కువగా ఉండటంతో ముక్కలకు మంగళం పలికారు.

ఆందోళనలో దస్తావేజు లేఖర్లు

రిజిస్ట్రేషన్లలో 2.0తో ఉపాధికి ఎసరు

పాత పద్ధతినే కొనసాగించాలి డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

రిజిస్ట్రేషన్లలో నూతన విధానంతో దస్తావేజు లేఖర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్న కార్డ్ 1.0 స్థానంలో 2.0 సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతోంది. ప్రజల అవసరాలకు అనుగుణంగా దీనిని అమల్లోకి తీసుకొచ్చామంటోంది. అయితే కొత్త విధానంతో అనేక సమస్యలు వస్తాయంటూ దస్తావేజు లేఖర్లు నిరసనలకు దిగారు. దీనిపై ప్రభుత్వం వెనక్కి తగ్గినట్టు కనిపిస్తోంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు వివిధ ప్రాంతాల్లో 15 వరూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. ఈ కార్యాలయంలో ఆస్తులు రిజిస్ట్రేషన్‌కు సంబంధించి దస్తావేజి లేఖర్లు వారి కింది స్థాయి సిబ్బంది అంటే కంప్యూటర్ ఆపరేటర్లు, స్టాంప్ వెండర్లు, బ్యాంక్ చలానా తీసే వారితో కలిపి సుమారు 680 మంది జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనతో మీరంతా రోడ్డును పడనున్నారు.

నిరసన తెలుపుతున్న దస్తావేజు లేఖర్లు(ఫైల్)

స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0తో తాము జీవనోపాధి కోల్పోతామని జిల్లా వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు ఆందోళన బాట పట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఆస్తుల రిజిస్ట్రేషన్‌లో కొత్త ప్రక్రియ అమలు చేస్తే వందలాది మంది జీవనోపాధి కోల్పోయి రోడ్డు పడతామని దస్తావేజు లేఖర్లు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధానాలకు తాము వ్యతిరేకం కాదని, దస్తావేజు లేకర్లకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో మార్పులు తేవాలని వారు తెలుపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులు పాటు పెన్ డౌన్ చేసిన దస్తావేజు లేఖర్లకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలితారని వారు సందర్భంగా గుర్తు చేశారు.

ద్రాక్షారామంలో పైలట్ ప్రాజెక్టు

రాష్ట్ర ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని ద్రాక్షారామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆగస్టు నెలలోనే పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. జిల్లాలో మిగిలిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సెప్టెంబర్ ఐదు నుంచి

పైలట్ ప్రాజెక్టు జరుగుతున్న ద్రాక్షారామంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

నూతన విధానం అమలు చేయాలని ప్రభుత్వం భావించినా క్షేత్రస్థాయిలో అమలు జరగలేదు. సాంకేతిక లోపంతో 2.0 విధానంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో ప్రస్తుతానికి పాత విధానంలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు పాత విధానంలోనే రిజిస్ట్రేషన్ కొనసాగిస్తామని సిబ్బందికి పూర్తి శిక్షణ ఇచ్చి సాంకేతిక లోపాలను అధిగమించి అక్టోబర్ నెలలోనైనా కొత్త విధానంతో రిజిస్ట్రేషన్ లో మొదలుపెట్టాలని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రిజిస్ట్రేషన్ విధానంతో దస్తావేజి లేఖర్లు ఎటువంటి ఇబ్బందులు ఉండవని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

అద్దేపల్లికి నివాళులర్పిస్తున్న పలువురు ప్రముఖులు

అక్షర కిరణం 'అద్దేపల్లి'

ప్రజాశక్తి- అమలాపురం

జీవితంలోనూ, కవిత్వంలోనూ నిజాయతీగా నిలబడి నిత్య చైతన్యంతో రుగ్మతల చీకటి సమాజంలో అక్షర వెలుగుల కిరణాలను ప్రసరింపజేసిన సంచార అక్షర యోధుడు డాక్టర్ అద్దేపల్లి రామమోహన్‌రావు అని అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళావేదిక కోనసీమ జిల్లా శాఖ సభ్యులు అన్నారు. బుధవారం అమలాపురం కూచిమించివారి అగ్రహారంలోని సాయి సంజీవిని ఆసుపత్రి ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ అద్దేపల్లి రామమోహన్‌రావు జయంతి సభ జరిగింది. శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ప్రముఖ సాహితీవేత్త నల్లా నరసింహమూర్తి మాట్లాడారు. కాలంతో కలంతో పోరాడిన అక్షర యోధుడు డాక్టర్ అద్దేపల్లి అని అన్నారు. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం కవితా సంపుటిపై వెలువడిన తొలి విమర్శనా గ్రంథాన్ని అద్దేపల్లి రచించారన్నారు. తెలుగు ఉపాధ్యాయులు ప్రముఖ కవి మాకే బాలార్జున సత్యనారాయణ మాట్లాడుతూ గోదావరి నా ప్రతిబింబం, పొగ చూరిన ఆకాశం, మెరుపు పువ్వు, కాలం మీద సంతకం వంటి కవితా సంపుటాలు ఆయన ప్రతిభకు నిదర్శనాలన్నారు. విశ్రాంత భవిష్య నిధి అసిస్టెంట్ కమిషనర్, ప్రముఖ న్యాయవాది అద్దంకి అమరేశ్వరరావు, సంస్థ అధ్యక్షులు, సినీ క్యారెక్టర్ యాక్టర్ గుర్రం రామకృష్ణారావు, కడలి సత్యనారాయణ, జి.రమేష్, పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని కోరుమిల్లిలో చెరువుగట్టుపై ఉన్న ఆక్రమణలు తొలగించేందుకు బుధవారం అధికారులు చర్యలు చేపట్టారు. 2018లో అప్పటి సర్పంచ్ సలాది వీరబాబు చెరువు ఆధునికీకరణ కోసం ఆక్రమణల తొలగింపునకు కోర్టును ఆశ్రయించారు. చెరువు గట్టుపై ఉన్న నిర్వాసితులకు పంచాయతీ అధికారులు అనేకమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ తొలగింపు పనులు జరగలేదని గ్రామ కార్యదర్శి కామేశ్వరరావు తెలిపారు. దీంతో కోర్టు ఆదేశాలతో ఆక్రమణలు తొలగించేందుకు పోలీస్ బందోబస్తు మధ్య గతేడాది డిసెంబర్ 2022లో పంచాయతీ అధికారులు సిద్ధం కాగా కొద్దికాలం పాటు తొలగింపును వాయిదా వేయాలంటూ ఆక్రమణదారులు ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన కలెక్టర్‌తో మాట్లాడి వాయిదా వేయించారన్నారు. ఇచ్చిన గడువు పూర్తవడంతో బుధవారం పంచాయతీ అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఒక గృహాన్ని కూల్చివేసేందుకు సిద్ధపడగా నిర్వాసితురాలు పెట్రోల్ పోసుకుని

కోరుమిల్లి లో చెరువు పై ఆక్రమణలు తొలగిస్తున్న సిబ్బంది

ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు ఆమెను వారించారు. దీనిపై గ్రామ కార్యదర్శి కామేశ్వరరావు మాట్లాడుతూ ఆక్రమణలను పోలీసనుల సహకారంతో తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షోభంలో చేనేత పరిశ్రమ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రాష్ట్రంలో జగన్ పాలనలో చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని తండాలంకకు చెందిన జడ్‌పిటిసి మాజీ సభ్యుడు చింత శంకరమూర్తి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆయన ప్రకటన విడుదల చేశారు. చేనేత నేస్తం పేరుతో మిగిలిన అన్ని పథకాలను రద్దు చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలో మగ్గాలు పెరిగాయి తప్ప పరిశ్రమకు ఎలాంటి లాభం లేదన్నారు. కాలపరిమితి ముగిసి రెండు నెలలు కావొస్తున్నా సొసైటీలకు చైర్మన్లు లేక చేనేత కార్మికులకు వేతనాలు అందే పరిస్థితి లేదన్నారు. కార్మికులకు పని దొరకడం లేదన్నారు. 30 శాతం రిబేటు చేనేత సొసైటీలకు ఇస్తే చేనేత నిల్వలు తగ్గి కార్మికులకు పని దొరుకుతుందన్నారు. ఇప్పటికైనా పాలకవర్గాల కాల పరిమితిని పునరుద్ధరించాలని లేదా ఎలక్షన్స్ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ఆరున్నర సంవత్సరాలు కావొస్తున్న పాలకవర్గాలకు ఎన్నికలు లేకపోవడం చేనేత పరిశ్రమ దెబ్బ తినడానికి మరో కారణం అన్నారు. జగన్ ప్రభుత్వం తమ కార్యకర్తలనే పాలకవర్గాలుగా నియమించినప్పటికీ వారికి కూడా న్యాయం చేయలేని పరిస్థితిలో ఉంది. వెంటనే పాలకవర్గాలను, అధికారులను నియమించాలన్నారు. రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బేబిరాణికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - అంబాజీపేట

మాతృ వియోగంతో బాధపడుతున్న సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు గోసంగి బేబీరాణిని, సోదరులు సత్యనారాయణ, అయ్యన శాస్త్రి, శ్రీనివాసరావు, అయ్యప్పలను బుధవారం పలువురు పరామర్శించారు. మద్యపాన వ్యతిరేక కమిటీ కాకినాడ జిల్లా కన్వీనర్, పిఠాపురం జెవివి నాయకులు ఎన్.సూర్యనారాయణ బేబిరాణి

బేబిరాణిని పరామర్శిస్తున్న పలువురు నాయకులు

మాతృమూర్తి సూర్యకాంతం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్థివ దేహాన్ని ప్రజాప్రయోజనాల నిమిత్తం మెడికల్ కళాశాలకు అప్పగించడం అభినందనీయమని, కోనసీమ వాసులు చైతన్యవంతం కావడానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అలాగే పలువురు వైసిపి నాయకులు గోగి శ్రీరామమూర్తి, వాకపల్లి శ్రీను, తదితరులు సూర్యకాంతం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

మోడరన్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారి

ఘనంగా కృష్ణాష్టమి

ప్రజాశక్తి - మండపేట, రామచంద్రపురం

స్థానిక ధర్మగుండం చెరువు వద్ద ఉన్న విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కవల దుర్గాప్రసాద్, డైరెక్టర్ జువ్వల వీర్రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాధారణలతో అలరించారు. విద్యార్థులు ఉట్టిని కొట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

రామచంద్రపురం మోడ్రన్‌లో...

కృష్ణాష్టమి సందర్భంగా బుధవారం పట్టణంలోని మోడరన్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. స్థానిక ముచ్చిమిల్లి రోడ్డులో ఉన్న ఎబిసి మోడరన్ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారులు ప్రదర్శించిన కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయన్ జివి.రావు మాట్లాడారు. కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ ఎ.రమాదేవి, ఆర్.ఉమాదేవి, హెచ్ఎం ముత్యాల చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

ప్రజాశక్తి - మండపేట

మండపేట పట్టణ పరిధిలోని సుమారు రెండు కిలోమీటర్ల పరిధి ఉన్న బైపాస్ రోడ్డుకిరువైపులా గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ నిషేదం ఎక్కడా అమలు కావట్లేదు. ఈ రోడ్డులో ఉన్న వైన్ షాపుల వద్ద మందుబాబులు మద్యం కొనుగోలు చేసి వీటికి సమీపంలో వేసిన చిన్న చిన్న పాకల వద్ద ప్లాస్టిక్ గ్లాసులు, తదితర వస్తువులు కొనుగోలు చేసి మద్యం సేవిస్తుంటారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్డుపక్కనే పడేస్తున్నారు.

ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి పెను ముప్పుగా పరిణమిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్లాస్టిక్ విక్రయాలు అధికమవుతున్నా అధికారుల్లో ఉలుకూ పలుకూ లేకపోవడంతో మరింత విచ్చలవిడిగా విక్రయాలు సాగుతున్నాయనే విమర్శలున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని ప్రభుత్వం చేసే ప్రకటనలు వాస్తవ రూపం దాల్చడం లేదు. పట్టణ, గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకం రోజురోజుకు పెరుగుతోంది. కూరగాయల దుకాణాలు, వైన్ షాపులు, మాంసం విక్రయించే దుకాణాలు, కిరాణా షాపుల్లో ప్లాస్టిక్ కవర్లు, సంచులను ఉపయోగిస్తున్నారు. ఇదంతా అధికారులు కళ్లెదుటే సాగుతున్నా.. అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఈ కారణంగా పచ్చగా కళకళలాడే పల్లెలు ప్లాస్టిక్ వాడకంతో కళావిహీనంగా తయారయ్యాయి. పూర్వం శుభకార్యాలప్పుడు భోజనం చేయడానికి అరటి ఆకులు

వినియోగించేవారు. కాని నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పాలప్యాకెట్ల నుంచి మొదలుకుని భోజన సమయంలో ఉపయోగించే ప్లేట్లు, గ్లాసుల వరకు ప్లాస్టిక్ వస్తువులు ఉపయోగిస్తున్నారు. ప్లాస్టిక్ వాడి పడేసిన తర్వాత వీటి వ్యర్థాలు భూమిలో కలిసిపోయేందుకు కొన్నేళ్లు పడుతుందని అధికారులు చెబుతున్నారు.

జీవులకు ప్రాణసంకటంగా ప్లాస్టిక్

ప్లాస్టిక్ వస్తువులు జీవులకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. అన్ని కార్యక్రమాలకు ప్లాస్టిక్ వస్తువులను వాడడం పరిపాటిగా మారింది. వినియోగించిన ప్లాస్టిక్ గ్లాసులు, విస్తర్లు వారి ఇళ్ల సమీపంలో పడేస్తున్నారు. వాటిని పారిశుధ్య సిబ్బంది సకాలంలో తొలగించకపోవడంతో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. సమీపంలో సంచరించే పశువులు, పందులు తదితర జీవాలు ప్లాస్టిక్ వస్తువులను తినడంతో పలు రుగ్మతలకు గురౌతున్నాయి.

నిబంధనలు ఇలా..

40 మైక్రాన్ల ప్లాస్టిక్ కవర్లు వినియోగించాలి. 40 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న కవర్లను, చేతిసంచులను నిషేదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఇవీ నష్టాలు

ప్లాస్టిక్ కవర్లు భూమి లోపల పొరల్లోని మట్టిలో పూర్తిగా కలిసిపోవడానికి వందల ఏళ్ల సమయం పడుతుంది. దీంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకదు. కవర్లను కరిగించే సమయంలో వాటిలో ఉండే రసాయనాలు భూగర్భజలాలను, పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి. భూగర్భ జలమట్టం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండదు. కవర్లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను తినడం ద్వారా శరీరంలోకి పాలివినైక్ క్లోరైడ్ రసాయనం చేరి జన్యులోపాలు, కాలేయ వ్యాధులు, అల్సర్ వచ్చే ప్రమాదం ఉంది.

నిషేధాన్ని అమలు చేయాలి

అన్ని హోటళ్లు, చిల్లర అంగళ్లలో అధికారులు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలి. హోటళ్లలో ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తుండడంతో కేన్సర్ వ్యాప్తి చెందుతుందని తెలిసినా యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లపై చాలా చోట్ల నిషేధం ఉన్నా పటిష్టంగా అమలుకావడం లేదు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కలిగే నష్టాలపై ప్రజల్లో చైతన్యం తేవాలి.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన

ప్రజాశక్తి- ఉప్పలగుప్తం

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని జడ్‌పిటిసి సభ్యులు గెద్దం సంపదరావు తెలిపారు. జడ్‌పి నిధులు రూ.10 లక్షలతో భీమనపల్లి, వీర్రాజు కాలువ గట్టు, సిసి రోడ్డు నిర్మాణ పనులకు సంపదరావు బుధవారం శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా జడ్‌పిటిసి సంపదరావును సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, మాజీ ఎంపిపి శిరంగు సత్తిరాజు, సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజు(బాబు), వ్యవసాయ సలహా మండలి మండల డైరెక్టర్ ఆర్.నాగు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మేడిశెట్టి సూరిబాబు, సచివాలయ కన్వీనర్ రమేష్, గ్రామ పెద్దలు సత్కరించారు.

ఎంపి అభ్యర్థిగా సిఫార్సు చేయాలని వినతి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రానున్న ఎన్నికల్లో అమాపురం ఎంపీ అభ్యర్థిగా టిక్కెట్ కేటాయించేందుకు సిఫార్సు చేయాలని కొత్తపేట ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డిని జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సందపదరావు కోరారు. బుధవారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో సహచర జడ్‌పిటిసిలతో ఎంఎల్‌ఎను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎంఎల్‌ఎకు బయోడేటాను అందజేశారు. సంపదరావు వెంట జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, కుడిపూడి శ్రీనివాసరావు, గోడపాటి రమాదేవి ఉన్నారు.

కార్టూ'నిజం'



ఇప్పుడే ఆ పార్టీ వాళ్లకి అనుకూలంగా ఇచ్చాం... రెండు వారాలు పోయాక రండి మీ పార్టీకి అనుకూలంగా రిపోర్టు ఇస్తాం.!!!

బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : ఎంఎల్‌ఎ వేగుళ్ల

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండలంలోని కేదార్లంక, వీధివారి లంక, నారాయణ లంక, అద్దంకివారి లంక, పల్లపులంక గ్రామాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ, మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత చంద్రబాబు పాలనలో విద్యుత్ ఛార్జీలు ఒక్కసారి కూడా పెంచలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకొచ్చిన నాటి నుంచి 8 సార్లు కరెంట్ బిల్లులు పెంచి పేద మధ్య తరగతి ప్రజలపై పెను భారం మోపిందరన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే రూ.3 వేలు పెన్షన్ ఇవ్వకుండా అంచెలంచెలుగా పెంచుతూ ప్రస్తుతం రూ.2,750 మాత్రమే ఇస్తూ పెన్షన్ దారులను మోసం చేస్తుందన్నారు. మరోపక్క నిత్యావసర వస్తువుల ధరలు, ఆస్తి పన్ను, చెత్త పన్ను, ఆర్‌టిసి ఛార్జీలు పెంచి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. దీనిని ప్రజలకు వివరించాలన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరిస్తూ ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ హామీ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విత్తనాల వాణి శ్రీదేవి, షేక్ వలీ జాని, వైట్ల సూర్యప్రభ, వల్లూరి ఇందిరా రాణి, సుంకర కృష్ణవేణి, నక్కిరెడ్డి కనకవల్లి, పువ్వుల చిట్టిబాబు, సాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

అల్లవరంలో 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ'

అమలాపురం : రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబునాయుడు ష్యూరిటీ అని టిడిపి మండల అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణరాజు అన్నారు. అల్లవరంలో బూత్ 133 పరిధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మినీ మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. ఇంటింటా కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మామిడిశెట్టి శ్రీరామ్, టిడిపి మండల ఉపాధ్యక్షులు, బూత్ కన్వీనర్ మండా రాంబాబు, యూనిట్ ఇన్‌ఛార్జి రాసూరి రాంబాబు, 133 బూత్ కన్వీనర్ నిచ్చెనకోళ్ల వెంకటరావు, బొక్కా ప్రసాద్, వాసర్ల సూర్యనారాయణ, సత్యనారాయణ, గాలి జాన్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి : పెద్దిరెడ్డి

అమలాపురం రూరల్ : టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గున్నేపల్లి అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి

జి.అగ్రహారంలో ప్రచారం చేస్తున్న రామచంద్రరావు

రామచంద్రరావు అన్నారు. బుధవారం గ్రామంలో 'బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 77వ బూత్‌లో ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పెచ్చెట్టి నాగమణి ఇంటి వద్ద ప్రజలతో మాట్లాడారు. మినీ మేనిఫెస్టోలో వివరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 77వ బూత్ కన్వీనర్ విత్తనాల ప్రసాద్, క్లస్టర్ ఇన్‌ఛార్జి పొలమూరి ధర్మపాల్, లీగల్ సెల్ సెక్రటరీ కెతా వీరాస్వామి, కేత వీరవెంకటసత్యనారాయణ, చొల్లంగి సాయిబాబు, పెద్దిరెడ్డి రామకృష్ణ, పి.నాగభూషణం, ఆకుల సత్తిబాబు, పి.తాతారావు, కడలి రవిపాల్గొన్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ

ఆలమూరు : మండలంలోని చెముడులంక అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ చేతుల మీదుగా పౌష్టికాహార సరుకులు బుధవారం పంపిణీ చేశారు. గతంలో అంగన్‌వాడీ కేంద్రాల వద్ద వండి పెట్టేవారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేరుగా లబ్ధిదారులకి పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు దొండపాటి చంటి, మోటూరి సురేష్, బి.వీరవెంకట్రావు, అంగన్‌వాడీ టీచర్లు, సహాయకులు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

అమలాపురం రూరల్ : పేరూరులో మంచానికే పరిమితమైన వికలాంగులకు జనసేన పార్టీ తరపున నిత్యావసర సరుకులు, రూ.500 చొప్పున నగదును ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, సీనియర్ నాయకులు గుమ్మల తాతయ్య నాయుడు, చిందాడగరువు జనసేన పార్టీ ఎంపిటిసి సభ్యులు మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ ధ్యేయమన్నారు.

ఆధార్ అనుసంధానం తప్పనిసరి

రామచంద్రపురం : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మధుసూదన్ తెలియజేశారు. రామచంద్రపురం క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బందితో బుధవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి ఆధార్ అనుసంధానం చేయించాలని, ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. క్లస్టర్ ఎపిడి సత్యనారాయణ, ఎపిఒ అరుణకుమారి, లక్ష్మీగణపతి, జి.కవిత, సుధారాణి, వెంకటలక్ష్మి తదితరులు హాజరయ్యారు.

8న రామచంద్రపురంలో 'జగనన్నకు చెబుదాం'

రామచంద్రపురం : జిల్లా స్థాయి స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 8న రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు కలెక్టర్ హిమాన్షుశుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సెప్టెంబర్ నెలలో జిల్లాలోని ఏడు మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించేలా షెడ్యూల్ ఖరారు చేశామన్నారు. అందులో భాగంగా ఈనెల 8న రామచంద్రపురంలో కార్యాక్రమం జరగుతుందన్నారు. కలెక్టర్‌తో పాటూ జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ర్యాలీని జయప్రదం చేయాలి

ఉప్పలగుప్తం : రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ప్రారంభించి సెప్టెంబర్ 7 నాటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఎఐసిసి పిలుపుమేరకు గురువారం అమలాపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు కోరారు. ఉప్పలగుప్తంలో బుధవారం హరిబాబు విలేకరులతో మాట్లాడారు. మలాపురంలో సాయంత్రం నాలుగు గంటలకు గడియార స్తంభం సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఈదరపల్లి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ జరుగుతుందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎఎ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

సోలార్ ప్లాంట్ పరిశీలన

రాజోలు : రాజస్థాన్ రాష్ట్రం జోద్‌పూర్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ లను రాజస్థాన్ రాష్ట్ర నెడ్ కాప్ అధికారులతో కలిసి ఎపి ప్రభుత్వ నెడ్‌కాఫ్ డైరక్టర్ పాటి శివకుమార్ బుధవారం పరిశీలించారు. ఎపి ప్రభుత్వం నుంచి వచ్చిన నెడ్‌కాఫ్ డైరక్టర్ పాటి శివకుమార్‌ను



రాజస్థాన్ ప్రభుత్వ పార్లమెంట్ కార్యదర్శి భరారంచౌదరి సత్కరించి ఆతిథ్యం ఇచ్చారు. రాజస్థాన్‌లో పరిశీలించిన అంశాలను రానున్న ఎపి నెడ్ క్యాప్ బోర్డ్ మీటింగ్‌లో చర్చిస్తామని నెడ్‌కాఫ్ డైరక్టర్ పాటి శివకుమార్ అన్నారు. రాజస్థాన్‌లో సోలార్ విద్యుత్‌ను వినియోగం విరివిగా ఉందని శివకుమార్ తెలిపారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఐదుగురిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెంటాయపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో కలిసి వెంకటాయపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.10,150లను స్వాధీనం పరుచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఏలేరు కాలువలో వ్యక్తి గల్లంతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరు కుడి కాలువలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కాకినాడ ఇంద్రపాలెంకు చెందిన చిందాడ రాజరాజేశ్వరరావు (45) అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామం బంధువుల ఇంటిలో కార్యక్రమానికి బుధవారం వచ్చాడు. తిరిగి వెళ్లే క్రమంలో మరి కొంతమందితో కలిసి ఏలేరు కాలువలో స్నానానికి దిగారు. ఈత రాకపోవడంతో రాజరాజేశ్వరరావు నీటి ప్రవాహంలో గల్లంతయ్యాడు. సమీప బంధువు ఫిర్యాదు మేరకు ఏలేశ్వరం పోలీసులు గజతగాళ్లతో గాలించిన ఫలితం లేకపోయింది. చీకటి కావడంతో తిరిగి ఉదయం గాలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూరు వద్ద బుధవారం ఎదురెదురుగా బైకులు ఢీ కొట్టిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన ఎంట్రు శ్రీను(40) మోటార్ బైక్ పై వడ్లమూరు నుంచి పెద్దాపురం వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురుగా వచ్చిన బైకుపై ఉన్న యువకుడు గాయపడగా అతనిని స్థానికులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై వి సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల పరధిలోని జాతీయ రహదారి 216 పై తాళ్లరేవు పక్షుల పుంత సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కోరంగి పోలీసులు తెలిపిన వివరాల...కాకినాడ వెంకట కష్ణాపురంకు చెందిన ఇద్దరు మహిళలు యానాంలోని ఒక వేడుకకు హాజరై తిరిగి ఆటోలు వస్తుండగా ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు మహిళలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన 108లో కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కోటనందూరు

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 22 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పట్టణ సిఐ ఎం గీతా రామకష్ణ బుధవారం వెల్లడించారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు ముందుస్తు సమాచారంతో సీతారామపురం జంక్షన్ వద్ద కాపు కాసినట్లు తెలిపారు. అదే సమయంలో బస్సు దిగి వస్తున్న నలుగురు వ్యక్తులను తనిఖీలు చేయగా మీసాల షణ్ముఖ, జగడం చైతన్య సిద్ధార్థ, జగన్నాథం పెద్దిరెడ్డి కాకినాడకు చెందిన యువకులుగా గుర్తించడం జరిగింది. వారితోపాటు, తమిళనాడు రాష్ట్రానికి చెందిన కార్తీని తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 22 కేజీల గంజాయి ఉన్నట్లుగా గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.1,10,000లు ఉంటుందని అంచనా వేశారు. అక్రమంగా నగదు సంపాదించాలనే ఆలోచనతో అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యంలోని చింతపల్లిలో కొంతమంది వ్యక్తుల నుంచి ఈ గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేయడం జరిగిందని, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వారికి ఎక్కువ ధరకు అమ్మి డబ్బు సంపాదించాలని ఆశతో గంజాయిని అక్రమ రవాణా సాగిస్తున్నట్లుగా ముద్దాయిలు అంగీకరించినట్లు సిఐ తెలిపారు. ఉభయగోదావరి జిల్లాల్లో పలు గంజాయి కేసులు, క్రిమినల్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, యువత అక్రమ సంపాదన కొరకు సంఘ విద్రోహక కార్యక్రమాల్లో పాల్గొన వద్దని సిఐ పిలుపునిచ్చారు.

విధులకు ఆటంకం కేసులో జరిమానా

ప్రజాశక్తి -పెదపూడి

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన కేసులో 8 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున జరిమానా లేక ఒక నెల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందని పెదపూడి ఎస్ఐ పి. వాసు తెలిపారు. ఆయన బుధవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుట్టకొండ గ్రామంలో 2019 అక్టోబర్ 22న కాకినాడ ఆర్ అండ్ బి ఏఈ లోవరాజు రోడ్డుపై ఆక్రమణలో తొలగిస్తూ విధులు నిర్వహిస్తుండగా ఆ విధులను 8 మంది ఆటంకం కలిగించారన్నారు. దీనిపై లోవరాజు పెదపూడి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ లక్ష్మీకాంతం కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఎస్పి ఎస్.సతీష్ కుమార్ పర్యవేక్షణలో కాకినాడ జిల్లాతో సత్ఫలితాలు ఇస్తున్న స్పీడు ట్రయల్ కేసుల మానిటరింగ్ వ్యవస్థ ఈ కేసు వివరాల పరిశీలించదన్నారు. కాకినాడ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వి.లీలా శ్యామ్ ఈ మేరకు తీర్పు వెలువరించారన్నారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

బండారులంక గ్రామశివారులో కోడి పందాలు ఆడుతున్న 9 మందిని బుధవారం అమలాపురం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.10,1000, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ పరదేశి తెలిపారు.

30 నుంచి గ్రామాల్లో వైద్య సేవలు: కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఈ నెల 30 నుంచి జెఎసి ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించనున్నట్లు కలెక్టర్ డా.కె మాధవీలత తెలిపారు. సిఎంఓ కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, రాష్ట్ర వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్ టి కష్ణ బాబు కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30 నుంచి గ్రామ స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తహశీల్దార్, ఎంపిడిఓలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు, సమయ మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. సెప్టెంబర్ 6న సమన్వయ శాఖల ద్వారా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చెయ్యాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ 15 నుంచి వాలంటీర్ ఇంటింటికీ తిరిగి సమగ్ర ఆరోగ్య వివరాలు తెలుసుకుని, వాటిని నిర్దేశించిన జెఎఎస్ యాప్‌లో పేర్కొన్న విధంగా డేటా సేకరణ చేసి, నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, జెసి ఎన్.తేజ్ భరత్ పాల్గొన్నారు.

పేదలకు అందుబాటులో 'ఆహా' క్యాంటీన్లు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

క్యాంటీన్‌ను ప్రారంభించిన దొరబాబు

రాష్ట్రంలో పేద ప్రజల ఆకలి తీర్చుడానికి అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచి ప్రభుత్వం ఆహా క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు అన్నారు. సామర్లకోట పట్టణంలోని గాందిబొమ్మ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మెప్మా శాఖ నడిపించే 'ఆహా క్యాంటీన్'ను బుధవారం హౌసింగ్ చైర్మన్ దొరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య, పేద ప్రజలు ఆహారం కోసం ఏమాత్రం ఇబ్బంది పడకుండా ఉండేందుకు అతి తక్కువ ధరలతో ఆహార పదార్థాలు అందిస్తున్నట్లు చెప్పారు. అల్పాహారంగా 4 ఇడ్లీ, 4 గారె, 4 బజ్జీ రూ.20లకు, ఒక దోసె, ఒక మినపట్టు రూ.10కి, ఒక టీ రూ.5-10కు, ఒక కాఫీ రూ.12కు, ఒక హార్లిక్స్, ఒక బూస్ట్, పాలు రూ.10కి అందిస్తున్నట్టు చెప్పారు. ఒక ప్లేట్ సాధారణ ఆహారం రూ.40లు, లెమన్ రైస్, పుదీనా రైస్, జీరా రైస్ రూ.30లు, విజిటిబుల్ బిర్యానీ రూ.40లు, పెరుగన్నం రూ.25 లకు ఈ ఆహా క్యాంటీన్ల ద్వారా అందిస్తున్నట్టు చెప్పారు. ఈ సేవలను పట్టణ ప్రజలు వినియోగించు కావాలన్నారు. కాగా ఈ సందర్భంగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు రిబ్బను కత్తిరించి, భోజనం కొనుగోలు చేసి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, వైసిపి రాష్ట్ర నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాగా సురేష్ కుమార్, పిట్టా సత్యనారాయణ, సెపెనీ సురేష్, నాయకులు చిట్టిమాని శ్రీనివాసరావు, గంగిరెడ్డి కృష్ణమూర్తి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సుజాత, మహేశ్వరి స్వయం సహాయక సంఘం నిర్వాహకురాలు, మెప్మ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి హయాంలో మహిళాభ్యున్నతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్, కిర్లంపూడి

కరపత్రాలు పంపిణీ చేస్తున్న మహిళలు

మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం పార్టీదే అని మహాశక్తి కమిటీ వైస్ చైర్మన్ పాలూరి బోస్ బాబు అన్నారు. కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో బస్వా వీరబాబు ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోస్ బాబు మాట్లాడుతూ ఈ రాష్ట్ర భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలతోనే పేదలకు, మహిళలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసి ఆర్థిక పరిపుష్టి సాధించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇచ్చి వారిని సగర్వంగా తిరిగేలా చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలపై ఎటువంటి అఘాయిత్యాలు జరిగకుండా వారికి పూర్తి రక్షణ ఇచ్చి, రౌడీలు, మహిళల వైపు కన్నెత్తకుండా చేసిన నాయకులు చంద్రబాబు మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతుల రాంబాబు, గోడె బాల సూరిశెట్టి వెంకట శివ, కంటా శ్రీను, బీశెట్టి సూరిబాబు, గుడాల చిట్టిబాబు, ఇంటి తమ్మాజీ, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఉన్నారు.

సాయం అందిస్తున్న ఆదిరెడ్డి వాసు

పేద విద్యార్థినికి ఆదిరెడ్డి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కళాశాల ఫీజు చెల్లించేందుకు ఇబ్బంది పడుతున్న ఒక పేద విద్యార్థినికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించారు. ఓపెన్ ఇంటర్ చదువుతున్న ఎస్ మధు సారికకు టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావుతో కలిసి భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున బుధవారం ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా సహకారం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ భవాని ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వేల మంది పేద విద్యార్థులకు సహకారం అందించామని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పేద విద్యార్థులను ఆదుకుంటామన్నారు.

ఎల్ఐసిని బలోపేతం చేయండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

బీమా వారోత్సవాల్లో భాగంగా ఎల్ఐసి ఉద్యోగులు వాక్ ఫర్ ఎల్ఐసి అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం వద్ద సీనియర్ డివిజనల్ మేనేజర్ భూపతి ప్రసాదరావు లాంఛనంగా జండా ఊపి ఈ వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎల్ఐసి వారోత్సవాలను పురస్కరించుకుని, ఆరోగ్యం పట్ల అవగాహన, ఎల్ఐసి పథకాల పట్ల ప్రజలకు వివరించేందుకు, జీవిత బీమా పాలసీలను ప్రజలకు మరింత చెరువు చేసేందుకు, నగర వీధుల్లో ప్రచారం, కరపత్రాలు పంపిణీ చేసామన్నారు. ఎల్ఐసిని ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందనిఅభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలిచిన ఎల్ఐసిని మరింత బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మేనేజర్లు, వెంకట కళ్యాణ్, శ్రీనివాస్, బిఎస్ఎన్ మూర్తి, కష్ణ, సుందర్ రావు, సూర్య నారాయణ, ఉద్యోగుల సంఘం నాయకులు సతీష్, గన్నెయ్య, కోదండరామ్, గుబ్బల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

7న కాంగ్రెస్ ఆధ్వర్యాన పాదయాత్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లా కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కోటగుమ్మం నుంచి శ్యామల సెంటర్ వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు డిసిసి అధ్యక్షుడు సోడదాసి మార్టిన్ లూథర్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని భారతదేశం ఐక్యతగా ఉండాలని, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించాలన్న లక్ష్యంతో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి సుమారు 4081 కిమీ మేర సుమారు 136 రోజులు పాదయాత్ర చేసి ఈనెల 7వ తేదీకి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ పాల్గొంటారని తెలిపారు. కావున ఈ పాదయాత్రలోకాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బోడా వెంకట్, నల్లబాటి శ్యామ్, డాక్టర్ వై. శ్రీనివాస్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

యానాంలో పర్యటించిన ఎంపి మోపిదేవి

ప్రజాశక్తి - యానాం

వెంకటరమణను సత్కరిస్తున్న ఎంఎల్ఏ

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ బుధవారం యానాంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కష్ణుని ఫోటో బహుకరించారు. అనంతరం ఇరువురు కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యానాం బిజెపి అధ్యక్షుడు కనకాల రాజు, నాయకులు పండు సిద్దార్థ కుమార్, రెడ్డి సుబ్రమణ్యం, కవల వెంకటేష్, నక్కిరెడ్డి ప్రకాష్, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న నవోదయ విద్యార్థినులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - యానాం

పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ, కాలుష్యాన్ని తగ్గించేందుకు కషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ టివిఎస్ ప్రకాశరావు అన్నారు. స్థానిక మెట్టకూరు నవోదయ విద్యాలయంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం 'విద్యాలయ పరిసరాలు పచ్చదనం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాలయ పరిసరాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా, పచ్చగా ఉంచాలని కోరుతూ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్‌ను నిర్మూలించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు..నీటిని వధా చేయకుండా సంరక్షిస్తూ ప్రతి విద్యార్థి ప్రతిరోజు కనీసం ఒక లీటరు నీటిని పొదుపు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నీటి సంరక్షణ,పరిసరాల పరిశుభ్రతపై పిల్లలు తయారు చేసిన నినాదాలు చెబుతూ ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఆయుష్ వెల్నెస్ హాస్పిటల్ న్యూట్రీషియన్ డాక్టర్ గ్లోరీ కుమారి పిల్లలకు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను వివరించారు. అనంతరం సిబ్బంది విద్యార్థులు అరిటాకులో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల కెప్టెన్ పాపారావు, విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ బేగం, సీనియర్ అధ్యాపకులు సాంబశివరావు పాల్గొన్నారు.

9న కాపు ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - యానాం

యానాం కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంస్థ ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 9న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంస్థ ప్రధాన కార్యదర్శి తోట వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక గాజుల వారి వీధి శ్రీ పార్వతీశ్వరమ్మ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 6:30 నుంచి సమావేశం ప్రారంభమవుతుందన్నారు. సంస్థ విధి విధానాలు, నూతన కార్యవర్గం, జమ ఖర్చులు, ఉద్యోగులకు సన్మానం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ది యానాం తెలగా కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు కాటంశెట్టి రామ్మూర్తి పాల్గొనున్నారు. కార్యక్రమానికి అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

గురువులను పూజించాల్సిన అవసరం ఉంది

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

చార్లెస్ దంపతులను సన్మానిస్తున్న లయన్స్ నాయకులు

గురువులను పూజించాల్సిన అవసరం నేటి తరం వారికి ఉందని లయన్స్ క్లబ్ జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్ తదితరులు అన్నారు. గురుపూజా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కానుబోయిన విజయకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా మొదటి వైస్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి విద్యాబుద్ధులు నేర్పడం ద్వారా ఉపాధ్యాయులే మానవుని జీవితానికి దిశా నిర్దేశం చేశారన్నారు. వారి నేర్పిన విద్యాసంపదతో నేడు సమాజంలో అనేకమంది విజ్ఞానవంతులు, పారిశ్రామికవేత్తలు, వైద్యులు తయారయ్యారన్నారు. వెల కట్టలేని విద్యకు ఉపాధ్యాయులను గౌరవించడమే వారికి మనమిచ్చే గురుదక్షిణ అవుతుందని, దానిని ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ చిత్తులూరి శ్రీదేవి, నాయకులు గణేష్ ప్రసాద్, కార్యదర్శి ఎస్ఆర్‌వైవిఆర్ఎల్.ప్రసాద్, కోశాధికారి బడుగు సీతారామరాజు (బాబి), క్లబ్ జిల్లా చైర్మన్ చిత్తూరు వీర్రాజు (రాజా), రాయవరం మండల ఎంఇఒ ప్రత్తి రామలక్ష్మణమూర్తి, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన పిఠాపురం మండలం మల్లాం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం నేదునూరి మురళీకృష్ణ, సామర్లకోటకు చెందిన సిబిఎం ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బడే జాన్ సుధాకర్ చార్లెస్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ నాయకులు సెపేని సురేష్, గిడుతూరి శ్రీనివాసరావు, కర్రి ఆదినారాయణ రెడ్డి, సింగవరపు సత్యనారాయణ పలువురు లైన్స్ మహిళా విభాగ నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్లో డబ్బులు కాజేశారు..

ప్రజాశక్తి - మండపేట

సిఎం కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామని చెప్పి ఓ అపరిచిత వ్యక్తి స్థానిక విజయలక్ష్మి నగర్‌కు చెందిన పలివెల శిరీషకు ఫోన్ చేసి ఆన్ లైన్‌లో డబ్బులు కాజేసిన సంఘటన మంగళవారం జరిగింది. శిరీషకు అపరిచిత వ్యక్తి తాను సిఎం కార్యాలయం నుంచి మాట్లాడుతున్నానని మీ క్లస్టర్‌లో అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన పెండింగులో ఏమైనా ఉన్నాయా..? అని అడిగాడు. ముగ్గురికి ఉన్నాయని ఆమె చెప్పగా కాన్ఫరెన్స్‌లో వాళ్ళకి ఫోన్‌లు కలపాలని సూచించాడు. కాన్ఫరెన్స్‌లో వాలంటీర్ కూడా మాట్లాడేలా చేసి తనపై నమ్మకం పెంచుకున్నాడు. ఆ తరువాత ఏదో వెరిఫై చేస్తున్నట్టు నటించి నేరుగా బాధితులకు ఫోన్ చేసి మీకు ఒక లింక్ పంపుతున్నాను అది క్లిక్ చేయమని చెప్పి వారి అకౌంట్లలో ఉన్న మొత్తం సొమ్మును కాజేశాడు. ముగ్గురికి ఫోన్ చేసి రూ.15,498 రూపాయలు కాజేశాడు. బాధితులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పట్టణ ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

ది గోదావరి కళా కౌముది ఫౌండేషన్, సంస్కార భారతి ఆధ్వర్యాన శ్రీకృష్ణ జయంతి సందర్భంగా బుధవారం చిన్నారులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు జరిగాయి. స్థానిక శ్రీ ముసునూరి సుబ్బారావు రావమ్మ కల్యాణ మండపం (ఈశ్వర పుస్తక భాండాగారం) కాకినాడ నందు అనేకమంది బాలబాలికలు పోటీలలో పాల్గొని, శ్రీకష్ణ, గోపికల వేషధారణతో పాటు చక్కటి పద్యాలను ఆలపించారు. సంస్థ ప్రధాన కార్యదర్శి బాజిబోయిన వెంకటేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా సాహితీ స్రవంతి అధ్యక్షుడు మూర్ని జానకిరామ చౌదరి, ప్రముఖ జ్యోతిష పండితులు సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి, ఆత్మీయ అతిథులుగా తురగా సూర్యారావు, ఓలేటి మూర్తి, బావిశెట్టి దివాకర్, కంఠం రవికుమార్ పాల్గొన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా సంస్కారభారతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాయిలక్ష్మి, గునుపూడి సావిత్రి, మూర్ని జానకిరామ చౌదరి వ్యవహరించారు. బాజిబోయిన వెంకటేష్ నాయుడు మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా శ్రీకష్ణ వేషధారణ పోటీలు నిర్వహిస్తూ మన సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారులతో ఉపాధ్యాయులు

రోప్ స్కిప్పింగ్ క్రీడల ప్రదర్శన

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రాచీన క్రీడల్లో ప్రత్యేకత గల మాల్కం క్రీడ, రోప్ స్కిప్పింగ్ క్రీడలను బొడ్డు చిన వెంకటాయపాలెం హైస్కూల్లో బుధవారం ప్రదర్శించారు. హైస్కూల్ హెచ్ఎం సాయిప్రసాద్ ఆధ్వర్యంలో స్కిప్పింగ్, మాల్కం క్రీడల జిల్లా సెక్రెటరీ గంటా విక్టర్ బాబు శిక్షణ ఇచ్చిన తుని విద్యార్థులు చేసిన రోప్ మాల్కం, రోప్ స్కిప్పింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ క్రీడలకు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు రానుందని విక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడాకారులు యామినీ దేవి, నాగదేవి, ఊర్మిక ప్రదర్శించిన విన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా విక్టర్ దంపతులను హెచ్ఎం సాయిప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రావతి ఘనంగా సత్కరించారు.

షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాల పూర్వ విద్యార్థులు రూ.కోటీ 20 లక్షలతో నిర్మించిన మహారాణి కళాశాల షాపింగ్ కాంప్లెక్స్‌ను బుధవారం ఎంఎల్ఏ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఏ చినరాజప్ప మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు పూర్వ విద్యార్థులు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బొడ్డు తులసి మంగతాయారు, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పసల పద్మరాఘవరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త మట్టే సత్య ప్రసాద్, డాక్టర్ అనంత పద్మనాభం, ముప్పన వీర్రాజు, జెట్టి రాజబ్బాయి, బిక్కిన రామారావు, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, తాటికొండ వెంకటలక్ష్మి, విశ్రాంత అధ్యాపకులు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

చెక్క అప్పారావుకు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజాసంఘాల భవన నిర్మాణ దాత చెక్క అప్పారావు మూడవ వర్ధంతి సందర్భంగా ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ ఈశ్వరరావు మాట్లాడారు. అప్పారావు నీలపల్లి గ్రామంలో కార్పెంటర్ వర్క్ చేస్తూ తన పిల్లలను ఉన్నత ఉద్యోగులుగా తయారు చేశారన్నారు. చదువు పట్ల తనకున్న మక్కువతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఏటా పుస్తకాలు, పెన్నులు ఇతర అవసరమైన వస్తువులను అందజేస్తూ ప్రోత్సహించే వారన్నారు. మరో ప్రక్క తన కుమారులు ప్రయోజకులు అయిన తర్వాత సమాజానికి ఉపయోగపడే పనులు చేయడంలోనూ, ప్రజా సంఘాలకు సహకరించడంలో ఆయన ప్రోత్సాహం మరువలేనిదని తెలిపారు. దీనిలో భాగంగా తాళ్ళరేవులో నిర్మితమైన ప్రజాసంఘాల భవన నిర్మాణానికి అప్పారావు కుటుంబ సభ్యులందరూ సహకారం అందించారని గుర్తు చేశారు. చెక్క అప్పారావు ఆశయ సాధన కోసం ప్రజాసంఘాల నాయకులు అందరూ కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లు రాజుబాబు, దుప్పి అదృష్టదీపుడు, మందనక్క తణుకు రాజు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, చొల్లంగి వెంకటలక్ష్మి, పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY

'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/10 Dated 05-09-2023 (3rd Cal)
'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/11 Dated 05-09-2023 (1st Cal Short Tender)
'e'Procurement Notice No. KAUDA/ENG/2023-24/12 Dated 05-09-2023 (1st Cal)

Online Tenders are invited through e-procurement platform for the works pertaining to Beach Park, Kakinada with an estimated cost of Rs.54.45 Lakhs under KAUDA development funds. Further details can be seen at www.eprocurement.gov.in, phone number 80042 32122.

Sl. No.	'e'procurement notice number	Bid Document Downlode Start Date	Bid Document Sumbission Closing Date
1	KAUDA/ENG/2023-24/10 Dated 05-09-2023 (3rd Cal)	07-09-2023 10:00 AM	15-09-2023 04:30 PM
2	KAUDA/ENG/2023-24/11 Dated 05-09-2023 (1st Cal Short Tender)	07-09-2023 10:00 AM	15-09-2023 04:30 PM
3	KAUDA/ENG/2023-24/12 Dated 05-09-2023 (1st Cal)	07-09-2023 10:00 AM	22-09-2023 04:30 PM

Sd/- **VICE CHAIRMAN,** KAUDA, KAKINADA

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

H.M.O.P. No. 55/2023

Between:
పచ్చిగోళ్ళ N.V.S.రామకృష్ణ ...పిటీషనర్
మరియు
పచ్చిగోళ్ళ సింధు ...రెస్పాండెంటు

రెస్పాండెంటు :
పచ్చిగోళ్ళ సింధు, W/o. N.V.S.రామకృష్ణ, డో.నెం. 2-96/A, జగపతినగరం, కిర్లంపూడి మండలం, కాకినాడ జిల్లా.

కోర్టువారి ఆర్డరుపై తెలియచేయునది ఏమనగా, పై నెంబరు పిటీషనులో మీ హాజరు నిమిత్తమై నోటీసులు పంపుతుండగా మీరు అందుకోకుండా ఉన్నందున, యిందుమూలంగా తెలియచేయునదేమనగా పై నెంబరు వ్యాజ్యము వాయిదా **ది. 25-09-2023న** ఉన్నందున, సదరు తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ హాజరు కానీ ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని గ్రహించగలరు.

కొత్త మాణిక్యాలరావు
న్యాయవాది
పిఠాపురం. అన్నపూర్ణ థియేటర్ వెనుక,
ది.06-9-2023 కుంతి మాధవనగర్, పిఠాపురం

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ, నాగమల్లితోట, మున్సిపల్ పార్కు దగ్గర, డో.నెం.67-11-50/2బి కాపురస్తులు **ముసిబోయిన (లేటు) మదనబాబు గారి భార్య ముసిబోయిన సుశీల** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింటు తాలూకా ఆస్థి అనగా ది.30-07-1975 సం॥రం తేదీన కారుమూరి కుమారి స్వామి గారి వల్ల క్రయము పొందిన **దస్తావేజు నెం. 1927/1975** (ఎస్.ఆర్.ఓ. పాలకొల్లు) ఆస్థి వివరం: పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు తాలూకు పాలకొల్లు సబ్ రిజిస్ట్రారులో చేరిన పాలకొల్లు మున్సిపాలిటీ ఏరియాలో గల 6వ వార్డులో జిరాయితీ మెరక రి.సర్వే నెం. 85-1, 85-2ర్లు తాలూకు టి.ఎస్.నెం. 400 పూరా య. 2-66లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టౌన్ ప్లానింగ్ దాఖలా నెం. 3వ ప్లాట్, సమీపములో గల డో.నెం. 12-4-28F, తాలూకు స్థలమునకు సంబంధించిన లింకు దస్తావేజును ది.25-08-2023వ తేదీన నా క్లయింటు తన ఇంటి నుండి సర్పవరం జంక్షను ఎన్.టి.ఆర్. బొమ్మ దగ్గరలో గల బ్యాంకుకు లోను నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున ఈ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

యనమల రామం
డి.వి.ఎస్. శ్రీలక్ష్మి
అడ్వకేట్స్, డో.నెం.4-35,
సుందర్ నగర్, సర్పవరం జంక్షన్, కాకినాడ రూరల్.
సెల్: 98484 42583, 62818 41178